31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం 23 జులై 2026 పేజీలు : 8

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 22 :** తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీక బోనాల పండుగ అని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంచినీళ్ల బావి చౌరస్తాలో రజక సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన శ్రీ వీరమ్మ బోనాల మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు. తెలంగాణ అత్యంత ప్రాచీన మైన ప్రసిద్ధ జానపద ఆధ్యాత్మిక పండు గని తెలిపారు. ఆడపడుచులు కుండాపై వేపాకులు, పసుపు, కుంకుమతో దీపం వెలిగించి తలపై బోనం ఎత్తుకొని 2లో

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్రం

**-కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.**

**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**

**-రాహుల్, ప్రియాంక అరెస్టును నిరసిస్తూ జగిత్యాలలో కాంగ్రెస్ నిరసన**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 22:** కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుందని, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఢిల్లీలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అక్రమ అరెస్టును నిరసిస్తూ జగిత్యాల తహసీల్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, జిల్లా లైబ్రరీ చైర్మన్ దినేష్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నీట్ యూజీ పేపర్ లీకేజీతో మోడీ ప్రభుత్వానికి మూడిందని ఆరోపించారు. ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యార్థులపై లాఠీచార్జికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా లు పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్టిఏ నిర్వహించే నీట్ పరీక్షకు ప్రతి ఏటా 20 లక్షలకు పైగా విద్యార్థులు హాజరవుతా రని, ఈ ఏడాది 22 లక్షల 79 వేల 743 మంది రిజిస్టర్ చేసుకోగా 19 లక్షల 99 వేల 895 మంది పరీక్ష రాశారని తెలిపారు. తెలంగాణ నుంచి 73,084 మంది హాజరయ్యారని, పేపర్ లీక్ వల్ల ఇప్పటి వరకు 12 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పరీక్షను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని, కానీ బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రశ్న పత్రాలు పల్లి, బాటాణీ అమ్మినట్లు అమ్మారని విమర్శించారు. లీకైన ప్రశ్నలు టెలిగ్రామ్, వాట్సాప్ ద్వారా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అమ్మినట్లు సీబీఐ ఆధారాలు సేకరించింద న్నారు. అనంతరం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఐఐఎం, ఐఐటీ,కేంద్రీయ, నవోదయ, కాకతీయ, గాంధీ మెడికల్ కాలేజీలు, జెఎన్టియు వంటి విద్యా సంస్థలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పునాది వేసిందని గుర్తు చేశారు. నీట్‌ను ప్రైవేట్ సంస్థకు అప్ప గించి పేపర్ లీకులకు కారణమ య్యారని, శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జి చేయడాన్ని ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా యువతను పశువుల కన్నా హీనంగా చూస్తున్నారన్నారు. నీట్ పేపర్ లీకేజీ బాధ్యులను, విద్యార్థులపై లాఠీచార్జి చేసిన వారిని తక్షణమే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్, మనోహర్ రెడ్డి, రవీందర్ రావు, బండ శంకర్, ఏఎంసి చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, అనిత, జిల్లా యూత్ అధ్యక్షులు బీరం రాజేష్, దయల శరత్, దుమల రాజ్ కుమార్, సతీష్, శైలేందర్ రెడ్డి, శరత్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, మన్సూర్, ముజీబ్, అడువాల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు

# నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 22 :** ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుల్లపేట గ్రామంలో గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను, అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల పనులను తనిఖీ చేశారు. భవన నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాలతో చేపట్టాలని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేలా అన్ని సౌకర్యాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న పల్లె దవాఖాన నూతన భవనం మరియు వీవో (రక్త భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దావఖానా భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీవో భవనాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మిస్తున్న ప్రతి ప్రభుత్వ భవనం దీర్ఘకాలం ఉపయోగపడేలా నిర్మించాలని, పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు 2లో

### సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు

# రోడ్డు భద్రత చర్యలు పూర్తి చేయాలి

**-ప్రమాదకర బ్లాక్ స్పాట్ల పై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి**

**-ప్రతి 15 రోజులకు రవాణా, పోలీసు, ఎన్ హెచ్ఎఐ అధికారులతో సమీక్ష.**

**-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 22 :** సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేసి, అవసరమైన అన్ని చర్యలను 60 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్ పర్సన్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రోడ్డు భద్రతా నిబంధనల అమలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను వివరించారు. జాతీయ రహదారులపై పార్కింగ్ నిషేధం, ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి వ్యవస్థ ఏర్పాటు, ఆక్రమణల తొలగింపు, హైవే భద్రతా పరిధిలో అనధికార వ్యాపారాల నియంత్రణ, హైవే సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, హైవే సర్వేలెన్స్ పెట్రోలింగ్, అత్యవసర స్పందన వ్యవస్థ, వే సైడ్ అమెనిటీస్, స్పీడ్ డిటెక్టర్లు, సీసీ కెమెరాలు, సైన్‌బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు, ప్రతి 75 కిలోమీటర్లకు ట్రక్ లే-బై సదుపాయాలు, బ్లాక్స్పాట్ల అభివృద్ధి, హైమాస్ట్ లైటింగ్, అంతర్రాష్ట్ర సమన్వయం, సమగ్ర స్పందన నివేదికలపై సమావేశంలో వివరించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో డిస్ట్రిక్ట్ హైవే సేఫ్టీ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు- 2లో

## దాశరథి సాహిత్యం చిరస్మరణీయం

**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 22 :** నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని సాహితీ ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని, ఆయన సాహిత్యం చిరస్మరణీయంగా ఇప్పటికి తెలంగాణ హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్యపీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు అన్నారు.బుధవారం దాశరథి కృష్ణమాచార్యులు జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దాశరథి సాహిత్యం పై చర్చ గోష్టి జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశ్రీ ప్రధాన అడ్మిన్స్ అయిత అనిత, మద్దెల సరోజన,లక్కరాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత,ములస్థం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డా.శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

**మొదటి పేజీ తరువాయి..**ఊరే గింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవా రికి నైవేద్యం సమర్పిస్తారని, కుటుంబ సుఖసంతోషాలు, ఆరోగ్యం, పంటల సమృద్ధి కోసం మొక్కులు చెల్లిస్తారని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు యావత్ సమాజంపై ఉండాలని కోశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గయ్య, రమేష్ రావు, శంకర్, రజనీకాంత్, పవన్, రవి, నక్క జీవన్, జీవన్ గౌడ్, రజక సంఘ సోదరులు అధ్యక్షులు పోశాలు, శ్రీనివాస్, రమేష్, నారాయణ, శ్రీను, గణేష్, పరమే ష్, హన్మండ్లు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు...

**మొదటి పేజీ తరువాయి..**సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22.:** భారత జాతీయ పతాక ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా దేశభక్తిని, జాతీయ ఐక్యతను చాటిచెప్పే ఉద్దేశ్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం రీజినల్ చైర్‌పర్సన్ సోమారపు లావణ్య, ప్రెసిడెంట్ ఫోరం అధ్యక్షులు బంక రామస్వామి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖనిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వివిధ లయన్స్ క్లబ్‌ల సభ్యులు, మహిళా సభ్యులు, యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చేతుల్లో జాతీయ జెండాలతో "భారత్ మాతాకీ జై", "వందే మాతరం", "జై హింద్" వంటి దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా సోమారపు లావణ్య, ప్రెసిడెంట్ ఫోరం అధ్యక్షులు బంక రామస్వామి మాట్లాడుతూ, 1947 జూలై 22న భారత రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకాన్ని భారత జాతీయ పతాకంగా అధికారికంగా ఆమోదించిన చారిత్రాత్మక రోజును పురస్కరించుకొని ఈ ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. జాతీయ పతాకం దేశ సమైక్యతకు, సార్వభౌమాధికారానికి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ పతాకాన్ని గౌరవించడం తన ప్రథమ కర్తవ్యంగా భావించాలని, యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించే కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలన్నారు.

### సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు

# రోడ్డు భద్రత చర్యలు పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**చేసి, ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు మార్కింగ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. మలుపుల వద్ద స్పష్టమైన హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు కల్వర్టులకు పసుపు రంగు గుర్తులు వేయించి ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్లపై నీరు నిల్వ కాకుండా చర్యలు చేపట్టాలని, వరద ముంపునకు గురయ్యే రహదారులపై ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. గుంతలను వెంటనే పూడ్చి దెబ్బతిన్న రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ప్రధాన రహదారులపై లైటింగ్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట అదనపు లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బ్లాక్ స్పాట్ల వద్ద హైమాస్ట్ లైట్లు, ఎన్ఫోర్స్మెంట్ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జాతీయ రహదారుల వెంట ఆక్రమణలను తొలగించి నిఘా, పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. స్పీడ్ డిటెక్టర్లు, సీసీ కెమెరాలు, సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ మొత్తం 60 రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీసు శాఖ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్హెచ్ఏఐ) అధికారులు సమావేశమై రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలను సమీక్షించాలని ఆదేశించారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వారి కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నంబర్ 1033 పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్బెల్ట్ ధరించకపోవడం వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై నిరంతర అవగాహన కల్పిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గత నెలతో పోలిస్తే ఈ నెలలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. హిట్ అండ్ రన్ కేసులు, ఈ-చలాన్ అమలు వివరాలను సమావేశంలో వెల్లడించారు. వర్షాకాలంలో వాహనాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాహనదారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజా గౌడ్, ఎన్హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, రవాణా శాఖ, పోలీసు శాఖ, ఆర్అండ్ బి , పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 : ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవానికి మొక్కలు సిద్ధమయ్యాయి. సబితం/పేరా పల్లి గ్రామాల మధ్యన గల అటవీశాఖ నర్సరీలో వేలాది సంఖ్యలో వివిధ రకాల వేసవిలో విత్తనాలు నాటి మొక్కలను ప్రభుత్వం పెంచింది. దీనిలో భాగంగా ఆయా మొక్కలను పెద్దపెల్లి జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలకు మరియు సింగరేణి సంస్థకు పంపించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తుండడంతో మొక్కలను తీసుకెళ్లేం



దుకు ఆయా గ్రామపంచాయతీల సర్పం చులు సిద్ధంగా ఉన్నారు. ఈ నర్సరీలో ఉసిరి 3280, మహా గని 500, పొగడ 500, అల్లనేరేడు 11000, వేప 2500, సరుగుడు 2400, జమ్మి 2000, పులిచింత 500, సింధు గ 2500, కంక 4200, గుల్ మోర్ 1200, ఫెల్టో ఫామ్ 2800, ఇరికి 750, మద్ది 4500, రావి 5260, నా రేపా 1800, మొక్కలను పెంచారు.ఆయా మొక్కలను ఎం నరసయ్య సెక్షన్ ఆఫీసర్. రంజిత బీట్ ఆఫీసర్, అటవీ శాఖ పై అధికారుల సూచన మేరకు వీరు పంపిణీ చేయనున్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామపంచాయతీలకు సింగరే ణికి పంపనున్నట్లు వారు తెలిపారు. అలాగే వ్యక్తిగతంగా ఎవరైనా అవసరం పడితే మొక్కలను తీసుకుని వారు తెలిపారు.

# బోడ కాకరతో ఆరోగ్య ప్రయోజనాలు

**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్ జూలై 22.:** బోడ కాకరకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో షుగర్ పేషంట్ పేషెంట్లకు ఎంతో లాభదాయకంగా మారుతుంది అని వైద్యులు తెలుపుతున్నారు. మార్కెట్లో నేడు 300 పైచిలుకు రూపాయలకు కిలో ధర పలుకుతుంది.బోడ కాకరకాయని "స్పైన్ గోర్డ్ కంటోలా అని కూడా అంటారు. చిన్నగా, ముళ్ళతో ఉంటుంది కానీ ఆరోగ్యానికి చాలా మంచిది.షుగర్ పేషెంట్లకు బోడ కాకరలో ఇన్సులిన్ లాంటి సమ్మేళనాలు ఉంటాయి- రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్ చేస్తుంది- ప్యాంక్రియాస్ కి మంచిది అని తెలుపుతున్నారు.

రోగనిరోధక శక్తి పెంచుతుంది, విటమిన్ సి, ఏ , యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువ- జలుబు, దగ్గు, ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది.- శరీరంలోని



ఫ్రీ రాడికల్స్ ని తగ్గిస్తుంది.

జీర్ణక్రియ ఒ పొట్ట సమస్యలకు ఫైబర్ ఎక్కువగా ఉంటుంది - మలబద్ధకం తగ్గుతుంది. పొట్టలో పుండ్లు, అల్సర్స్ కి మందులా పనిచేస్తుంది- పేగులను శు భ్రం చేస్తుంది ఈ బోడ కాకరకాయ.చర్మం ఒ జుట్టుకు - రక్తాన్ని శుద్ధి చేస్తుంది మొటిమలు, దురద తగ్గుతాయి- విటమిన్ ఏ వల్ల చర్మం మెరుస్తుంది- జుట్టు రాలడం తగ్గి, చుండ్రు పోతుంది.బరువు తగ్గడానికి కేలరీలు చాలా తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉండడంవల్ల ఎంతో లాభదాయకంగా ఉంటుంది. ఆకలిని కంట్రోల్ చేస్తుంది కొవ్వు కరగడానికి ఎంతో సహాయప డుతుంది.ఇతర లాభాలుఎకంటి చూపు విటమిన్ ఏ వల్ల కంటికి మంచిది. గుండె కు కొలెస్ట్రాల్ తగ్గించి గుండె జబ్బులు రాకుండా చూస్తుంది.క్యాన్సర్ నిరోధక యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల సెల్స్ డ్యామేజ్ కాకుండా చూస్తుంది. రోగని రోధకత జ్వరం, వైరల్ ఇన్ఫెక్షన్స్ లో త్వరగా కోలుకోవడానికి ఎంతో ప్రయోగ కరంగా మారుతుంది.కూర ఉల్లి, పప్పుతో వేపుడు చాలా రుచిగా ఉంటుంది అని కాకరకాయ ప్రేమికులు తెలుపుతున్నారు. కారం పొడి ఎండబెట్టి పొడి చేసి అన్నంలో కలుపుకోవచ్చు అని

# నిర్ణీత గడువులో సర్ ప్రక్రియ పూర్తి చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) జూలై 22.** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ కార్యక్రమం నియమిత గడువులోపు పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం హాల్లో సర్ ప్రక్రియ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి, ఎన్ టి పి సి లో కార్మికులు షిఫ్ట్ కు హాజరైన సమయంలో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం కాబట్టి...ఏ ఒక్క ఓటు కూడా అనవసరంగా పోకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత కూడా బూత్ లెవెల్ అధికారులపై ఉందని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో



నగరంలో అంటువ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆయన ఆదేశించారు. నగరంలో ఎక్కడ కూడా అపరిశుభ్రత లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇది ఇలా ఉండగా పేద వాళ్ళు సింగరేణి స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే సింగరేణి అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయవద్దని అన్నారు. సింగరేణి సంస్థ ఓబి మట్టి కుప్పల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని, అక్కడ వెదురు మొక్కలు ఏపుగా పెరగడానికి అవకాశం ఉందని అన్నారు. పందులు పెంచుకోవడానికి సింగరేణి స్థలాలు కేటాయించాలని అన్నారు. పుష్కరాల పనులపై కూడా దృష్టి సారించాలని అన్నారు. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ సింగరేణి ప్రాంతాల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. క్వార్టర్ల వెనుక వైపు చెత్త జమ కాకుండా చూడాలని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ వర్షపు నీళ్లు ఒడిసి పట్టడానికి పెద్ద మొత్తంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం

**- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ అరెస్టుకు నిరసన**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (22) :** కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని ఇందిరా చౌక్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ, ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను ఖండించారు.రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీల అరెస్ట ప్రజాస్వామ్యా నికి విరుద్ధమన్నారు.అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ విద్యర్థుల భవిష్యత్ తో అడుకుంటు ప్రశ్నపత్రలు లికు చేయటం ,విద్యర్థుల పైన లాఠీ చార్జిచేయటం నిరసిస్తూ,ప్రజల సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకొని కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు.ఇలాంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సహించదని హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కేంద్ర హోం మంత్రి, కేంద్ర విద్యశాఖ మంత్రి రాజీనామా చేయ్యలని నాయకులు సుచించారు.ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవిన్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కాలుతున్న దిష్టిబొమ్మను చల్లార్చి స్వాధీనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి,సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు కాశీరెడ్డి బస్సర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, సర్పంచ్ కనుక నాగేష్,పోనుకంటీ వెంకట్,తోట రమేష్,మాజి విండో చైర్మన్ అబ్బటి రాజిరెడ్డి,కాంగ్రెస్ సినియర్ నాయకులు అందె మారుతి ,నల్ల రాంరాజ్,బున రాజేశ్వర్,కోంతం రాజు,మహిపాల్ రెడ్డి,బదనకుర్తి భుమన్న, గుడ భుమరెడ్డి ,వాల్గోట్ నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వానంగా ప్రయాణ ప్రాంగణాలు

**-కనీస సౌకర్యాలు కరువు,ఇక్కట్లు పడుతున్న ప్రయాణికులు**
**-వర్షాలతో బురదమయంగా మారిన ప్రాంగణం**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (22) :** ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాల్సిన బస్టాండ్ ప్రాంగణాలు ప్రస్తుతం అధ్వానంగా మారాయి.కనీస సౌకర్యాలు లేకపోవడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ,ఇబ్రహీంపట్నం తదితర గ్రామలలో ఇటీవల కురిసిన వర్షాలతో ప్రాంగణాలు మొత్తం బురద మయంగా మారి ప్రయాణికుల రాకపోకలకు ఆటంకంగా నిలుస్తోంది.బస్టాండ్‌లో తాగునీరు,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కూర్చునేందుకు సరిపడా సీట్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతు న్నారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్రఇబ్బందులు పడుతు న్నారు.వర్షపు నీరు నిల్వ ఉండటంతో బురదలో నడవాల్సినపరిస్థితి ఏర్పడింది. బస్సులు ఎక్కేందుకు,దిగేందుకు కూడా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రాత్రి వేళల్లోసరైన వెలుతురు లేక పోవడంతో సమస్య మరింత తీవ్రమవు తోంది.ప్రజాప్రతి నిధులు సంబంధిత అధికారులు స్పందించి ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి బురద సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, బస్టాండ్ లో కనీసవసతులు కల్పించి ప్రయాణి కులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాహుల్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 22 :** కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల మరణిం చిన బీటెక్ విద్యార్థి అంకం రాహుల్ కుటుంబ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. రాహుల్ మృతితో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.25,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా రాహుల్ సోదరి విద్యాభ్యాసానికి సంబంధించిన పూర్తి బాధ్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. రాహుల్ కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

## ముగిసిన మొదటి విడత ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న మూడు రోజుల ఉపాధ్యాయుల అంతర్గత శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. శిక్షణ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి బండారి మధు మాట్లాడుతూ గత మూడు రోజులుగా రిసోర్స్ పర్సన్లు అందించిన విషయాల ను విద్యార్థులకు అందించి మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించగలన్నారు. ఆగస్టు ఒకటో తారీకు నుండి డిసెంబర్ చివరి నాటికి అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి రెండు నుంచి ఐదవ తరగతి పిల్లలకు ప్రతిరోజు రెమిడియల్ తరగతులను నిర్వహించుకోబోతున్నమన్నారు.ఈ రెమిడీయల్ తరగతుల వల్ల విద్యార్థులకు ప్రాథమిక సంఖ్య మరియు భాషా సామర్థ్యాలు అభివృద్ధి చెందడంతో పాటు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమానికి ఎంతో తోడ్పాటుగా ఉంటుందని ఎంఈఓ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజన్న, రిసోర్స్ పర్సన్స్ శ్రీధర్, వెంకటేశ్వరరావు, రఘు, వేణు, ఉపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములకుర్తి యువకుల రక్తదానం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామానికి చెందిన యువకులు బుధవారం రక్తదానం చేశారు. పుప్పాల వెంకటేష్, పొన్నం గణేష్ లు జగిత్యాల జిల్లా కేంద్రం లో సంగెం గ్రామనికి చెందిన రోగి రజిత కు ఆపరేషన్ కాగ రెండు యునిట్ల రక్తం అందించారు.యువకులను పలువురు అభినందించారు.

## తిమ్మాపూర్‌లో తాతమ్మ పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూలై (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం గ్రామదేవత తాతమ్మకు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్ని సంఘాల సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి పూజలు చేసి గ్రామానికి సుఖశాంతులు,మంచి వర్షాలు,పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.మహిళలు ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముఖెర సతీష్,గ్రామ వీడీసీ అధ్యక్షుడు చిట్యాల భూమారెడ్డి,కాటిపెల్లి రాజారెడ్డి,బోడ రమేష్,బైర మనోజ్,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామంలో పరామర్శించిన టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 22 :** కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన వెల్మల గంగాధర్ తండ్రి చిన్న గంగారం మరణం పట్ల టీపీసీసీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి,మాజీ అధ్యక్షులు కొంతంరాజం, ధర్మారం గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి,ఎం.పీ.టీ.సీ సుభాష్ రెడ్డి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.దివంగత చిన్న గంగారం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సంపాదిత సెలవులు మంజూరు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 22 :** గత వేసవి సెలవుల్లో జనాభా గణన 2027 లో భాగంగా ఇండ్ల గణన చేసిన సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని పిఆర్టియు టీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి జిల్లా విద్యాధికారి రాముకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల గణన చేసిన ఉపాధ్యాయులకు వెంటనే సంపాదిత సెలవులు మంజూరు చేయాలన్నారు.

# తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూలై 22 :** తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ జగిత్యాల మున్సిపాలిటీని సందర్శించి తాగునీటి సరఫరా,పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన పనులపై అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తాగునీరు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం సరఫరా అయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని,ప్రధాన రహదారులు,కాలనీలు,మార్కెట్ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు.చెత్తను ప్రతిరోజూ సకాలంలో సేకరించి శాస్త్రీయపద్ధతిలో నిర్వహిం చాలని, డ్రైనేజీలను తరచుగా శుభ్రపరిచి వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణకు యాంటీ లార్వా చర్యలు, ఫాగింగ్ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రజారోగ్య పరిరక్షణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్,మున్సిపల్ ఇంజినీర్లు,శానిటరీ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**




**చురకలు విలేకరి, గొల్లపల్లి / ఎండపెల్లి, జూలై 22 :** రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. బుధవారం గొల్లపెల్లి మండలం భీమ్ రాజు పల్లి గ్రామంలో ఎండ పెల్లి మండలం సూరారం గ్రామంలో నిర్వహించిన భూముల రీ సర్వే అవగాహన సదస్సు (గ్రామ సభ)లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్ లత రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు.ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు.సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ× సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు.జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70గ్రామాల్లో రీసర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది,స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా అత్యంత కీలకమైంది

**-ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**- కోజన్ కొత్తూరులో 100 శాతం ప్రక్రియ పూర్తి, బీఎల్ఓకు సన్మానం**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూలై (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని కేశాపూర్, కోజన్ కొత్తూర్,వేములకుర్తి,ఎర్దండి గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను బుధవారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు.బీఎల్ఓలు, ప్రజాప్రతినిధులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైందని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలని అన్నారు. అర్హులైన ఓటర్లు ఎవరూ జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలు తమ కుటుంబ సభ్యుల వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు,చేర్పులు చేయించుకోవాలన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించిన జువ్వాడి కృష్ణారావు, కోజన్ కొత్తూర్ గ్రామంలో ప్రక్రియ 100 శాతం పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.కృషి చేసిన బీఎల్ఓను శాలువాతో సన్మానించి అభినందించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో లక్ష్యం సాధ్యమైందని పేర్కొన్నారు.మండలంలోని గ్రామాల్లో ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించాలని బీఎల్ఓలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు తరి రామనుజం, భోనగిరి స్వాతి, చల్ల రక్షిత, కల్లెడ గంగాధర్, సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ ఎంపీపీ నెరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ నాయకులు లక్కిడి నర్సక్క, నాంపల్లి వెంకటాద్రి, పెంట లింబద్రి, బుర్రి ముత్యం, రాధరపు ప్రకాష్, మాట్ల రవితేజ, కొత్తూర్ సుధాకర్, పుప్పాల నాగేష్, గడ్డం శంకర్ రెడ్డి, అందె మారుతి, అరె మల్లయ్య, నల్ల రాంరాజ్, చల్ల పురుషోత్తం, బీఎల్ఓలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రజకుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కేసీఆర్

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 22 :** రజకుల సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వీరమ్మ బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వసంత సురేష్ మాట్లాడుతూ రజకుల సంక్షేమానికి పెద్దపీట వేసిన నాయకుడు కేసీఆర్ అని, కేసీఆర్ హయాంలో రజకులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పాటు ధోబి ఘాట్ నిర్మాణం చేపట్టి వారి కులవృత్తులను కాపాడారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, నాయకులు బొల్లరపు కళ్యాణి,నవీన్, మేక పవన్,రజక సంఘం అధ్యక్షుడు బొరగల్ల పోషాలు,ఉపాధ్యక్షుడు పెద్దింటి లక్ష్మణ్,కార్యదర్శి మతులపురం లక్ష్మీనారాయణ,కోశాధికారి మరి పెల్లి లక్ష్మీనారాయణ,మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతం




**చురకలు విలేకరి,జగిత్యాల,జూలై 22 :** జగిత్యాల జిల్లా పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్, ధరూర్ క్యాంప్ లో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఆధ్వర్యంలో, గ్రైన్ సైట్ సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మొత్తం 78 మంది విద్యార్థులు హాజరయ్యారు.రోబోటిక్స్ గురించి మొదటిసారిగా అవగాహన కల్పిస్తూ, ఎలక్ట్రానిక్స్,సెన్సర్లు, మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్, రోబోటిక్ భాగాల వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు పూర్తిగా ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 22 :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ధర్మపురి ఎస్-2 రవీందర్ కుమార్ అన్నారు. ధర్మపురి పట్టణంలో ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ రాంనరసింహ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ఐ రవీందర్ కుమార్ ధర్మపురి పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో నాలుగు (4) సీసీ కెమెరాలను ధర్మపురి పట్టణ వర్తకుల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణతో పాటు నేరాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా కోసం సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పట్టణ భద్రతను మరింత బలోపేతం చేయడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజలు కూడా పోలీసు శాఖకు సహకరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తానూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

## -సరిహద్దు భద్రతపై కీలక ఆదేశాలు

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై,22 :** వన మహోత్సవం-2026 కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ముధోల్ సర్కిల్ పరిధిలోని తానూర్ పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ జానకి షర్మిలకి పోలీసు అధికారులు పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసు గార్డ్ ద్వారా జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తానూర్ పాఠశాల విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని సుమారు 300 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ,పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి సంరక్షించినప్పుడే వన మహోత్సవం లక్ష్యం సార్థకమవుతుందని తెలిపారు. అనంతరం తానూర్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ,స్టేషన్ పరిపాలన, శాంతిభద్రతల నిర్వహణ,నేర




నియంత్రణ చర్యలు,రికార్డుల నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్,బీట్ వ్యవస్థ, సీసీ కెమెరాల పనితీరు,మాల్ఖానా, ఆయుధాగారం,పోలీసు వాహనాలు, దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు.ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదు దారునికి మర్యాద పూర్వకంగా స్పందిస్తూ సత్వర, పారదర్శక, నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రతి పోలీసు అధికారి కట్టుబడి ఉండాలని సూచించారు. ముధోల్ సర్కిల్ పరిధిలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న తానూర్ పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని పేర్కొంటూ, అంతర్‌రాష్ట్ర నేరాల నియంత్రణకు మరింత అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన వాహన తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలు,పశువుల అక్రమ రవాణా తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే మహారాష్ట్ర పోలీసులతో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి అంతర్‌రాష్ట్ర నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని,సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి నాణ్యమైన దర్యాప్తు చేపట్టడంతో పాటు న్యాయస్థానాల్లో శిక్షల శాతం పెరిగేలా దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచాలని తెలిపారు. అదేవిధంగా గంజాయి,గుడుంబా, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలని,కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో 5 ఎస్ విధానం,పరిశుభ్రత,క్రమశిక్షణ, సమయ పాలన పాటిస్తూ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసుసేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,ముధోల్ సీఐ రవీంద్ర నాయక్,తానూర్ ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్,తానూర్ పాఠశాల విద్యార్థులు,పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్‌కుమార్‌ను

# పరామర్శించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**చురకలు ప్రతినిధి, మంథని, జూలై 22 :** అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ పట్టణంలోని అపోలో రీచ్ ఆసుపత్రిలోరెండు రోజుల పాటు చికిత్స పొంది ఇంటికి చేరిన సీనియర్ జర్నలిస్టు ప్రజా క్రాంతి స్టాఫ్ రిపోర్టర్ పెండ్యాల రామ్ కుమార్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారంరాత్రి మంథని పట్టణంలోని గాంధీ చౌక్ లోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.. రామ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివి అత్యధిక మార్కులు సాధించి ఎఫ్ సెట్లో15వేల ర్యాంక్ సాధించి మంథని జేఎన్టీయూలో సిఎస్సి ఏఐఎంఎల్ లో సీటు సాధించిన రామ్ కుమార్ కూతురు పెండ్యాల శ్రీనిధిని మంత్రి శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియ జేశారు.నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సును శ్రద్ధగా చదివి మంచి ప్లేస్మెంట్ తో బయటికి రావాలని ఆశీర్వదించారు మంథని జేఎన్టీయూ లో చదువుతున్న విద్యార్థుల సౌకర్యార్థం పనిచేస్తున్న సిబ్బంది సౌకర్యార్థం మంథని బస్టాండు నుండి జేఎన్టీయూ వరకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును విద్యార్థి శ్రీనిధి కోరారు.బస్సు ఏర్పాటు పై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే,శ్రీరామ్‌భట్ల శ్రీనివాస్ ,వైస్ చైర్మన్ ముసుకుల సహేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మంథని సత్యంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న వైస్ చైర్మన్

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూలై, 22 :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ లోని మురళీకృష్ణ ఆలయం ఇస్కాన్ నిర్మల్ వారి భక్తి నివేదన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల.గణేష్ చక్రవర్తి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామివారిని



దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, రథయాత్రలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. వైస్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక విలువలు, భక్తి భావం మరియు సనాతన ధర్మ పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతా యని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు అపర్ణ ప్రదీప్,కౌన్సిలర్ లక్కాకుల. హరీష్, నాయకులు అడప.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కొగిల అజయ్ నియామకం



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జూలై 22 :** ఇంటెలెక్చువల్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఐఎస్ఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా కొగిల అజయ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సీనపల్లి కృష్ణ ప్రకటన విడుదల చేశారు. కొగిల అజయ్ నాయకత్వంలో జిల్లాలో ఐఎస్ఎఫ్ మరింత బలోపేతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు కొగిల అజయ్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని, విద్యార్థుల్లో సామాజిక చైతన్యం, క్రమశిక్షణ పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎస్ఎఫ్ నాయకులు,కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొని అజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకాశవాణి అభిమాని గట్ల వెంకటేష్

### -నేడు ప్రపంచ ప్రసార జాతీయ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గట్ల వెంకటేష్ ఆకాశవాణి అభిమాని అనేదానికి సంకోచం లేదు. చేసేది టైలర్ వృత్తి అయిన నిత్యం రేడియోలో పాటలు వార్తలు వ్యవసాయ వార్తలు వంటి వినడం ఆయన హాబీ. ఇప్పటికి కూడా రోజు । వారీగా ఆయన ఆకాశవాణిలో వచ్చే వివిధ కార్యక్రమాలను తూచా తప్పకుండా వింటుంటాడు. గతంలో టీవీ లేని సమయంలో అందరూ రేడియో పై ఆధారపడి వినేవారు. నేడు టీవీలు వచ్చిన ఆయన మాత్రం ।నిత్యంఆకాశవాణిలో రైతుల సమాచారం మార్కెట్ ధరలు ఆరోగ్య సలహాలు జానపద గీతాలు వంటి వాటిని వినడం జరుగుతుంది. ఆయన గతంలో హైదరాబాదులోని డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలో అడవి రాజబాబు అభినందన సభలో తెలుగు రాష్ట్రాల శ్రోతలు పాల్గొన్నారు.అడవి రాజబాబు ఆకాశవాణిలో 33 సంవత్సరాల పాటు పనిచేసి పలువురి మనల్ని పొందారు.ఈ కార్యక్రమానికి వెళ్లిన గట్ల వెంకటేష్ ను మరియు కొందరిని ఆకాశవాణి ప్రియులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే గురువారం రోజున జాతీయ ప్రసార దినోత్సవం సందర్భంగా ఆయన సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

### -పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి అన్నారు.పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా లోని కమాన్ పూర్ మండలం లో పాల్గొనడానికి విచ్చేసిన పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మొదటగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆదివారహ స్వామి వారిని దర్శించుకున్నారు. తర్వాత వివిధ పాఠశాలలో పాల్గొని వివిధ ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఇటీవలే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హెల్త్ పాలసీ పైన వున్నా సందేహాలు నివృత్తి చేయడమే కాకుండా పిఆర్సీ మరియు సిపిఎస్ పైన ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలోనే పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, కమాన్ పూర్ మండల అధ్యక్షులు గసిగంటి రమేష్ మరియు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నీట్ పేపర్ లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరం

**-లీకేజీకి బాధ్యత వహించి మంత్రి తన పదవికి రాజీనామా చేయాలి**

**-రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా గెలిపించుకోవాలి**

**-ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 22 :** దేశ యువత భవిష్యత్తుతో చెలగాటమాడిన నీట్ పేపర్ లీకేజీ ఘటన అత్యంత దురదృష్టకరమని ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసుల తీరును నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనను లోక్‌సభ



ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శాంతి యుత నిరసన కార్యక్రమాన్ని ఒంటిగంట వరకు నిర్వహించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనను లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి చేపట్టిన సీజేపీ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేసి వారిని విశక్షనరీతంగా కొట్టారని కాంగ్రెస్ నాయకులు బిజెపి ప్రభుత్వాన్ని తప్పు పట్టారు అయినప్పటికీ కార్యకర్తలు తమ నిరసనను కొనసాగించారని పేర్కొన్నారుఈ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధానిమోదీ నివాసం వద్ద శాంతియుత నిరసన వ్యక్తం చేయగా ఢిల్లీ పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించడం వల్ల రాహుల్ గాంధీ ముక్కులోంచి రక్తం కారేటట్లు పోలీసులు వ్యవహరించారని ఈ ఘటనను ఖండిస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం సరికాదని, ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నాలను వెంటనే విరమించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, విభిన్న స్వరాలను అణిచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ ఆర్టి మెంబర్ సంగీతం శ్రీనాథ్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్,జిల్లా ఏస్ సిసెల్ అధ్యక్షులు పందుగ ప్రదీప్, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు డా.ఎంఢి రియాజ్ సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ సూర దేవరాజు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రకళ ,ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం,వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాహేబ్ మిర్యాలంకర్ శ్రీనివాస్,బొప్ప దెవయ్య ఇప్పపూల లక్షన్,అనపూరం మల్లయ్య, కచ్చకాయల బాలరాజు,నర్సింగాపూర్ రామాస్వామి బండి నరసయ్య,మేకల కమలాకర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాజీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దత్తాద్రీ గౌడు కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ భాయి బందారి బాల్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ఏలాంటి ఆవాంచనీయ సంఘటన జరగకుండా పోలీసులు కాపు కాచారు.

# ఆగస్టు 10న మంథని మీడియా స్వర్ణోత్సవాలు

**-సీనియర్ జర్నలిస్టులకు రజతోత్సవ సత్కారం**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) జూలై 22 :** మంథని అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి మీడియా స్వర్ణోత్సవాలను ఆగస్టు 10వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యక్రమ వ్యవహర్త కొండేల మారుతి,సమన్వయ కర్త నారమల్ల కృష్ణ తెలిపారు. మంగళవారం మంథనిలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఈ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు, జర్నలిస్టులు సహకరించాలని




కోరారు.గత 25 సంవత్సరాలుగా మంథని పత్రికా రంగంలో సేవలందించిన సీనియర్ జర్నలిస్టులకు రజతోత్సవ బహుకృతి మెమెంటోలతో సత్కరించనున్నట్లు వారు వెల్లడించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్, టీవీ ఛానళ్ళు, సోషల్,డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రశంసా పత్రాలు, పురస్కారాలు అందజేస్తామన్నారు. మంథనికి చెందిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టులు, నియోజకవర్గంలోని వివిధ స్థాయి రిపోర్టర్లను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ స్వర్ణోత్సవాల్లో భాగంగా ప్రజాహిత వార్తల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు, రాష్ట్ర స్థాయి జర్నలిజం విద్వాంసులు, ప్రజా ప్రతినిధులు హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు. మంథని విద్యార్థి యువత వేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ నాయకుల శాంతియూత నిరసన

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జులై 22 :** న్యూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ,నీట్ పేపర్ లీక్ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లోని కార్ఖానగడ్డ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణుల శాంతియుత నిరసన ప్రదర్శన అనంతరం గాంధీ విగ్రహం నుండి కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి



బండి సంజయ్ కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముట్టడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, తాజా మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ గారు,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు గారు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతులు సలహాలు సూచనలు పాటించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 22 :** ప్రతి రైతు సలహాలు సూచనలు పాటించాలి అని రామగిరి కిల శాస్త్రవేత్త పిల్లి కిరణ్ కుమార్, కమాన్ పూర్ మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం కేంద్రం లోని పలు పత్తి పంటలను వారు పరిశీలించారు.పత్తి పంటల్లో త్రిప్స్ పురుగు ఉధృతి కనిపిస్తున్న నేపథ్యంలో వారు మొక్కలు ఎదుగుదల పురుగు తిని క్షుణ్ణంగా పరిశీలించి రైతులతో చర్చించారు ఆశించిన మొక్కల్లో ఆకులపై వెండి మచ్చలు ఏర్పడడం ఆకులు ముడుచుక పోవడం మొక్కల ఎదుగుదల మందగించడం వంటి లక్షణాలను గుర్తించారు.రిప్స్ నివారణకు ఇమిడా క్లోరిడ్ వాడాలని తెలిపారు.రైతులు ఎప్పటికప్పుడు తమ పంట పొలాలను చూసుకునే బాధ్యత మీపై ఉందని అన్నారు.మొక్కల్లో తేడావస్తే వెంటనే వ్యవసాయ అధికారుల కు చూపెట్టాలని అన్నారు.వారి వెంట ఏ ఈ ఓ నవీన్ తదితరులు ఉన్నారు.

## హరిదాస్‌నగర్‌లో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసిన సర్పంచ్

**-ముఖ్య అతిథిగా హాజరు అయినా ఎంపీడీఓ సత్తయ్య**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 22 :** ఎల్లారెడ్డి పేట మండలం హరిదాస్ నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్లేట్లు వాడడం వల్ల క్యాన్సర్ వంటి అనేక రోగాలు రావడానికి ఆస్కారం ఉన్నందున మరియు గ్రామంలో ప్లాస్టిక్ నివారణ లో భాగంగా, స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలుపడం జరిగింది. యొక్క స్టీల్ ప్లేట్లు గ్రామ ప్రజలు ఉచితంగా వాడుకోవచ్చని తెలుపడం జరిగింది. ఎంపీడీవో సత్తయ్య గారు మాట్లాడుతూ ఇదే తరహా స్టీల్ బ్యాంకులు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ లలో గౌరవ సర్పంచులు చొరవ తీసుకొని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. స్టీల్ బ్యాంక్ ఏర్పాటుచేసిన సర్పంచ్ చిత్రామ్ నాగరాజు గారిని ఎంపీడీవో సత్తయ్య అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి గౌరవ ఎంపీడీవో సత్తయ్య గారు , హరిదాస్ నగర్ గ్రామ సర్పంచ్ చిత్రం నాగరాజు గారు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఎస్ రమేష్, మహిళా సంఘాల నాయకులు , గ్రామ ప్రజలు, నాయకులు హాజరు కావడం జరిగింది.

## శివాపరాశక్తి పీఠానికి 50 స్టీల్ ప్లేట్ల వితరణ

**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జూలై 22 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలోని శివాపరాశక్తి పీఠానికి అల్మాస్‌పూర్ గ్రామానికి చెందిన క్యాదం బాల్‌రెడ్డి లావణ్య దంపతులు 50స్టీల్ ప్లేట్లు వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్లాస్టిక్ నుండి



పర్యావరణాన్ని కాపాడాలని సదుద్దేశంతో బాల్ రెడ్డి లావణ్య దంపతులు స్టీల్ ప్లేట్స్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట గ్రామానికి చెందిన బానాల దినేష్ రెడ్డి - లిఖిత, మన్విక్ రెడ్డి, శ్రేన రెడ్డి ప్లాస్టిక్ నివారణకు వారు తీసుకున్న ఈ మంచి నిర్ణయమని వారు అభినందించారు.

# సర్ విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 22 :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకుజిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగు తోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇంటింట నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఎలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఫారాలను కూడా ఈ ఆగష్టు 3వ తేదీలోపు సంబంధిత బీఎల్ఎలకు అందజేయాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఫారాల సేకరణ,డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొంత మంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ ఓటరు ఆగష్టు 3వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ కు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, బి. ఎల్. వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో నీట్ పేపర్ లీకేజీపై కాంగ్రెస్ నిరసన ధర్నా



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 22 :** కోరుట్లలో రాస్తారోకో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బుధవారం కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జి చేయడం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాల వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ధర్మారం సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి, అయిలాపూర్ సర్పంచ్ ద్యావనపల్లి రామకృష్ణ, చిన్న మెట్ పల్లి సర్పంచ్ రహీం, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జలసిరి, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

**- సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో గణేష్ సమావేశం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం, జూలై (22) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జలసిరి కార్యక్రమం అమలుపై ఆయన పలు సూచనలు చేశారు.ప్రతి గ్రామంలో 10 ఫార్మ్ పాండ్లు, 2 పెర్కొలేషన్ ట్యాంకులు, గ్రామ పంచాయతీకి 250 వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోర్‌వెల్ రీఛార్జ్ పనులను లక్ష్యంగా తీసుకుని చేపట్టాలన్నారు. ఎల్ నినో ప్రభావం తో భూగర్భ జలాల పరిరక్షణకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రతి గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నందున నీటి సంరక్షణకు సంబంధించిన పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని సూచించారు.గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం, ఇంటింటికీ ఫీవర్ సర్వే చేపట్టడం ద్వారా వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు.అలాగే 16వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన గ్రామ ప్రణాళికలను సమయానికి సిద్ధం చేయాలని అధికారులకు సుచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ రామకృష్ణ రాజు, పీఆర్ఏఈ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులకు కల్పనే ధ్యేయం

**-ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూలై 22 :** ధర్మపురి పట్టణంలో మౌలిక వసతులకు కల్పనే ధ్యేయంగా పని చేస్తున్నామని ధర్మపురి మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ధర్మపురి పట్టణంలోని 5వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన విద్యుత్ పోల్స్ ఏర్పాటు పనులను మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడేలా అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని, ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం అన్ని వార్డుల్లో అవసరమైన పనులను ప్రాధాన్యత ఆధారంగా కొనసాగిస్తామని మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ సాయినాథ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఆర్టీసీ బస్సు చోరీ కేసు

**- నిందితుడు అరెస్ట్**

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 22 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సంచలనం సృష్టించిన ఆర్టీసీ బస్సు చోరీ కేసులో నిందితుడిని కోరుట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన కందుల సాంబయ్య (39) కోరుట్ల బస్టాండ్‌లో నిలిపి ఉంచిన ఆర్టీసీ బస్సు (టీఎస్-08--0103)ను దొంగిలించి నిజామాబాద్ వైపు వేగంగా నడిపించాడు. ఈ క్రమంలో మార్గమధ్యంలో పలువురు ద్విచక్ర వాహనదారులను ఢీకొట్టడంతో పాటు, పోలీసులు ఆపేందుకు చేసిన ప్రయత్నాలను కూడా పట్టించుకోకుండా ముందుకు వెళ్లాడు. అనంతరం రోడ్డుపై పోలీసులు ఏర్పాటు చేసిన అడ్డంకులను గమనించిన నిందితుడు బస్సును రోడ్డు పక్కన నిలిపివేయగా, పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు కందుల సాంబయ్యను బుధవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# హుజురాబాద్‌లో కాంగ్రెస్, జేఏసీ ధర్నా



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 21 :** హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ, జేఏసీ ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీకేజీ నిరసిస్తూ బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్య సంఘాలలో భాగమైన బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కు వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ వద్ద విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో న్యాయబద్ధంగా జరుగుతున్న ధర్నాను భగ్నం చేస్తూ విద్యార్థులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ నిరసనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున కర్గే, ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ ఇంటిని ముట్టడికి ప్రయత్నించగా వారిని అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి పోటీ పరీక్షల పేపర్లు ఎలాంటి లీకేజీ కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సొల్లు బాబు, కొలిపాక శంకర్, ఇబ్బకాయల సాగర్, ములుగు రాధ, ఎండి కరీమా, కుర్ర శ్రీనివాస్, సుంకరి రాజేందర్, కొత్తగట్టు చక్రపాణి, కొలిపాక సారయ్య, వేల్పుల రత్నం,పొడిసెట్టి వెంకటరాజం, తిప్పారపు భువన చందర్, పోగు సమ్మయ్య, ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 29 లక్షలతో మహిళా పోలీస్ స్టేషన్ వెయిటింగ్ హాల్

**-అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు**

**-పారిశుద్ధ్యం మెరుగుదలకు నూతన జేసీబి**

**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి )జూలై 22 :** పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లోని మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో ?29 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్ ను స్థానిక నాయకులతో మరియు పోలీస్ అధికారులతో ప్రారంభం చేసి అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్లో 43 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన జేసీబి వాహనాన్ని ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... పెద్దపల్లి పట్టణంలోని మహిళా పోలీస్ స్టేషన్లో మున్సిపల్ నుండి 29 లక్షల రూపాయలతో షెడ్ నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడంతో పాటు మొక్కలు నాటడం జరిగింది అలాగే రాబోయే రోజుల్లో పెద్దపల్లి మున్సిపల్లో దశల వారిగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గతంలో మున్సిపల్ పరిధిలో ఏమైనా కార్యక్రమాలు చేయాలంటే జేసీబీ అద్దెకు తెచ్చుకునే పరిస్థితి ఉండేదని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు మున్సిపల్ కే స్వంతగా 43 లక్షల రూపాయలతో జేసీబీ కొనుగోలు చేసుకొని ప్రారంభించుకోవడం జరిగింది అనంతరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లతో అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు అలాగే మహిళా పోలీస్ స్టేషన్ కి పెద్దపల్లి జిల్లా మొత్తంలో 14 మండలాలు, 4 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నుంచి పెద్ద ఎత్తున బాధితుల రావడం జరుగుతుంది కాబట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీపీ మరియు పోలీస్ బృందం ఆలోచన మేరకు 29 లక్షలతో షెడ్ నిర్మాణం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రజలు అవసరాల నిమిత్తం అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి రాబోయే సంవత్సర కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి, బస్సు డిపో, కోర్టు మరియు బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్నాయని అలాగే పెద్దపల్లి పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకుల నిర్మాణం మరియు త్రాగు నీటి సమస్య లేకుండా పైపు లైన్స్ వేయడం జరుగుతుందని ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నిర్ణీత గడువులో

# సర్ ప్రక్రియ పూర్తి చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) జూలై 22:** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్ ప్రక్రియ కార్యక్రమం నియమిత గడువులోపు పూర్తి చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం హాల్లో సర్ ప్రక్రియ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సింగరేణి, ఎన్ టి పి సి లో కార్మికులు షిఫ్ట్ కు హాజరైన సమయంలో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం కాబట్టి...ఏ ఒక్క ఓటు కూడా అనవసరంగా పోకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత కూడా బూత్ లెవెల్ అధికారులపై ఉందని అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో నగరంలో అంటువ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను ఆయన ఆదేశించారు. నగరంలో ఎక్కడ కూడా అపరిశుభ్రత లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇది ఇలా ఉండగా పేద వాళ్ళు సింగరేణి స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే సింగరేణి అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయవద్దని అన్నారు. సింగరేణి సంస్థ ఓబి మట్టి కుప్పల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాలని, అక్కడ వెదురు మొక్కలు ఏపుగా పెరగడానికి అవకాశం ఉందని అన్నారు. పందులు పెంచుకోవడానికి సింగరేణి స్థలాలు కేటాయించాలని అన్నారు. పుష్కరాల పనులపై కూడా దృష్టి సారించాలని అన్నారు.

# ఆర్టీసీ.. ఇదేం సమయపాలన?





**జగిత్యాల, జూలై 22 :** ఒకవైపు "ప్రజల రవాణా వ్యవస్థే మన ఆర్టీసీ" అంటూ పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్న అధికారులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు పడుతున్న అడుగడుగునా నరకాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. జగిత్యాల--ధర్మారం ప్రధాన రూట్లో ఆర్టీసీ సమయపాలన పూర్తిగా గాడి తప్పడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

**ఒకేసారి రావడమేంటో.. గంటల తరబడి ఆపడమేంటో!**

గతంలో ఈ రూట్లో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేది. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. బస్సు కోసం బస్టాండ్లలో గంటల తరబడి వేచి చూసినా ఒక్క సర్వీసు కూడా కనిపించదు. తీరా వేచిచూసి విసిగిపోయిన తర్వాత.. ఒకేసారి రెండు, మూడు బస్సులు వరుసగా రేసు గుర్రాల్లా వస్తాయి. బస్సుల రాకపోకలలో కనీస సమన్వయం లేకపోవడంతో ప్రయాణికుల నుంచి తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**అందరికీ అప్పనంగా నష్టమే!**

విద్యార్థులు & ఉద్యోగులు: సమయానికి బస్సులు లేక స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులకు ఆలస్యంగా చేరుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రైతులు ఌ వ్యాపారులు: సమయానికి మార్కెట్లకు, విధులకు వెళ్లలేక వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అత్యవసర బాధితులు: ఆసుపత్రులకు వెళ్లాల్సిన రోగులు, వృద్ధులు, మహిళలకు ఈ రాకపోకల ఆలస్యం శాపంగా మారింది.ప్రతిరోజూ బస్సు కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఒకేసారి రెండు, మూడు బస్సులు వచ్చినా ఏం లాభం? అధికారులు ఇప్పటికైనా నిద్రమత్తు వదిలి, బస్సు వేళలను సరిచేయాలి." ఒక నిత్య ప్రయాణికుడి ఆవేదన ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఏవి? ఇకనైనా అధికారుల్లో చలనం వస్తుందా? ఈ రూట్లో ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది. ఆర్టీసీకి భారీగా ఆదాయం తెచ్చిపెట్టే మార్గాల్లో ఇదీ ఒకటి. ప్రస్తుతం ఈ మార్గంలో ఎక్కువగా 'పల్లె వెలుగు' బస్సులు మాత్రమే నడుస్తుండటంతో, ప్రయాణ సమయం గంటల కొద్దీ పెరుగుతోందని నిత్య ప్రయాణికులు వాపోతున్నారు. వేగంగా వెళ్లేందుకు కొన్ని ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులను కూడా ఈ రూట్లో పునరుద్ధరిస్తే లేదా కొత్తగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరుతున్నారు.? అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. జగిత్యాల--ధర్మారం రూట్లో బస్సు సర్వీసులను శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించి, నిర్ణీత వ్యవధిలో నడిచేలా చర్యలు తీసుకోవాలి.

# వెల్గటూర్‌లో ఎల్‌నినో పై రైతులకు అవగాహన



**చురకలు విలేఖరి, వెల్గటూర్ జులై 22 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం రైతు వేదికలో బుధవారం ఎల్ నినో ప్రభావం పై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధాకర్ పాల్గొని ఎల్-నీనో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వరిపంట ముందు పచ్చిరొట్ట ఎరువులను వేయాలని తద్వారా నెలలో కార్బన్ శాతం పెరగడంతో పాటు తేమశాతం కూడా పెరుగు తుందని తద్వారా నెలకి తక్కువ ఫర్టిలైజర్, నీరు అవసరం అవుతుందన్నారు. పంట వైవిద్వీకరణ చాలా తప్పని సరిని, ప్రకృతి వ్యవసాయం వైపు అందరు రైతులు మొగ్గు చూపి పత్తి, కంది పంటలు తేమ ఒత్తిడికి గురవుతు న్నందున 2 శాతం యూరియా, 1శాతం పొటాషి యం నైట్రేట్ లేదా19:19:19, 13:0:45 ఎరువులనుఆకుల పై పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. దీనివల్ల మొక్కలు పోషకాలను త్వరగా గ్రహించి దిగుబడి నష్టాన్ని కొంత మేర తగ్గించుకోవచ్చని, భూగర్భ జలాలు తగ్గుతున్నందున బోర్ల, చెరువులపైఆధార పడే వరి సాగును పరిమితం చేసి జొన్న, పెసలు, మినుములు, కంది, పొద్దు తిరుగుడు, ఆముదం వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయాలని కోరారు.మండల వ్యవసా య అధికారి సాయికిరణ్ మాట్లాడు తూ ప్రస్తుత వర్షానికి వరి పంట వైపు పోవద్దని ఒక ఎకరా వరికి సరిపడ నీటితో మూడేకరాల అరుతడి పంటలు పండించు కోవచ్చని, ఫార్మ్ పాండ్స్ (నీటి కుంటలు )ని రైతులు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా నీరు ఆదా చేసుకొని, భూగర్భ జలాన్ని పెంపోందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారు లు రవళి,ఫిర్దోస్ వెల్గటూర్ ఉప సర్పంచ్ గంద్ర ప్రతాప్ రావ్, వెల్గటూర్ మాజీ ఉప సర్పంచ్ సందీప్, మండల రైతులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం భావితరాలకు ఆక్సిజన్ పంచుదాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 22 :** మొక్కలు నాటుదాం భావితరాలకు...ఆక్సిజన్ పంచుదామని రామగిరి ఎంపీడీఓ బద్రి.శైలజ రాణి, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి ఖిల్లాకు వెళ్లే రహదారిలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమానికి వారు శ్రీకారం చుట్టారు. ప్రతి ఏటా ప్రభుత్వం నిర్దేశించిన మొక్కలు నాటాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ వర్షాకాలం సీజన్ లో మొక్కలు నాటడం ఒక ఆనావాయితీగా, అలవాటుగా మార్చుకోవాలని కోరారు. ఖిల్లాకు ఇరువైపులా మొక్కలు నాటారు. హరితహారం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం లక్ష్యంగా మొక్కలు నాటారు. నాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మొక్కల పెంపకం అత్యంత అవసరమని తెలిపారు. హరితహారం కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణాన్ని అందించే మహత్తర యజ్ఞమని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి చెట్టుగా ఎదిగేలా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మొక్కలు నాటి వాటికి నీరు పోసి, రక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఇంటి వద్ద, ప్రతి సంస్థలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. హరితహారం కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రాపు ప్రవళిక ప్రశాంత్, హార్టికల్చర్ ప్రిన్సిపాల్ ప్రణీత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ మెంబెర్ కలవెన రవి,టెక్నికల్ అస్సిటెంట్ లింగాల వినోద్,ఫీల్డ్ అస్సిటెంట్ సందేవెన జ్యోతి కుమార్ పాల్గొన్నారు.